విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 9 డిసెంబరు 2025 8 పేజీలు

నెల రోజులు సుప్రభాత సేవ రద్దు

ధనుర్మాసంలో సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని డిసెంబరు 16 నుంచి 2026 జనవరి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్ -76, తెలంగాణ -57, తమిళనాడు-73, కర్ణాటక- 21, పాండిచ్చేరి- 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒకొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కందంలో పేర్కొనబడింది. ఈ వ్రతం ఎలా పాటించాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు.

2లో

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- కలెక్టర్ ప్రజా వేదికకు 308 అర్జీలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ లో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన

2లో

తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై ...

పార్లమెంటులో ఎంపీ వాయిదా తీర్మానం

విశాలాంధ్ర - తిరుపతి సిటి: తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, డ్రగ్స్ ఘటనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థినిని అదే వర్సిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరించడం అత్యంత హేయమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం తిరుపతి ప్రతిష్టకు దెబ్బతీస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, వర్సిటీ హాస్టల్ తనిఖీల్లో 20 గంజాయి ప్యాకెట్లు బయటపడటం క్యాంపస్ భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఎంపీ గురుమూర్తి అన్నారు. సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులు మాదకద్రవ్యాలకి లోనవడం అత్యంత ఆందోళనకరమని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన పేర్కొన్నారు. బాలికలు మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరమని సూచించారు. ఈ ఘటనలపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్యాంపస్ భద్రతను బలోపేతం చేసి డ్రగ్-ఫ్రీ వాతావరణాన్ని ఏర్పరచాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.

వార్త మెయిన్ పేజీలో

మత్తు నిర్మూలనకు సమరశంఖం

- గాంజా నిషేధానాకి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి
- యువతను సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత అందరిదీ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు
- హలో యువత మేలుకో.. చెడు వ్యసనాల నుండి కాపాడుకో పోస్టర్ ఆవిష్కరణ

యువతను నిర్వీర్యం చేస్తూ నేర సంస్కృతిని ప్రేరేపిస్తున్న గంజాయి మత్తు పదార్థాల ను ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేసారు.రాష్ట్ర సమితి ఆద్వర్యంలో ప్రచురిం చిన హలో యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో వాల్ పోస్టర్ ను బైరాగి పట్టెడ లోని గంధమనేని శివయ్య భవన్‌లో పోస్టర్ ఆవిష్కరణ చేసారు.

వైకుంఠ ఏకాదశి వచ్చే భక్తులకు..

ఇబ్బంది లేకుండా చర్యలు

- ఎస్పీ సుబ్బారాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ఏకాదశి మరియు ద్వాదశి పర్వదినాలు తొరలో జరగనున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఉన్నతాధికారులతో ప్రధాన అంశాలపై కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం, భక్తుల భారీ రద్దీకి అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించలని ఆదేశాలు జారీచేశారు. ఈ సమావేశంలో, వైకుంఠ ద్వార

2లో

సుప్రభాత సేవ రద్దు

(మొదటి పేజీ తరువాయి) ఈ తిరుప్పావై సారాంశం భగవంతునికి కైంకర్యం చేయడమే. ఈ వ్రతం ఒకరు చేయడం కాకుండా అందరినీ కలుపుకుని చేస్తే గొప్ప ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి) చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -184, సెర్ప్ -15, ట్రెజరీ -1, షుగర్ కెన్ -2, సివిల్ సప్లైస్ -2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -9, హౌసింగ్ -2, జి.ఎస్.డబ్ల్యూ ఎస్ -1, పంచాయతీరాజ్ -22, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -9, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, పోలీస్ -15, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ -5, విద్యుత్ శాఖ -4, వాటర్ రిసోర్సెస్ -5, దేవాదాయశాఖ -1, ఐసిడిఎస్ -1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ -1, రుయా -1, టిటిడి -1, మత్స్యశాఖ -2, ఫ్యామిలీ వెల్ఫేర్ -5, డిసేబుల్ వెల్ఫేర్ -1, ఫారెస్ట్ -1, మోడల్ స్కూల్ -2, సైనిక్ వెల్ఫేర్ -1, సెకండరీ హెల్త్ -1, టూరిజం -1, స్కూల్ ఎడ్యుకేషన్ -7, లేబర్ డిపార్ట్మెంట్ -1, సోషల్ వెల్ఫేర్ -1, రూరల్ వాటర్ సప్లై -1, కాలేజ్ ఎడ్యుకేషన్ -1 వెరసి మొత్తం 308 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఇబ్బంది లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి) దర్శనాల కారణంగా తిరుమలలో భారీగా పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కిం గ్ వ్యవస్థ, లైన్ మేనేజ్‌మెంట్, అత్యవసర స్పందన బృందాల నియామకం, మరియు పాదచారి మార్గాల భద్రత వంటి అంశా లపై విస్తృతంగా చర్చించారు. కుటుంబాలతో వచ్చే చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, చైల్డ్ మిస్సింగ్ టీమ్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలని ఎస్పీ గారు సూచించారు. భక్తుల గమనం సాఫీగా ఉండేలా అడుగు మార్గాలు, కలెక్టర్‌తో సమన్వయం, టిటిడి విజిలెన్స్‌తో కలిసి మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా, ఈ పవిత్ర ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మొత్తం తిరుమల ప్రాంతంలో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించామని, సీసీటీవీ పర్యవేక్షణను బలోపేతం చేశామని ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే క్విక్ రెస్పాన్స్ టీమ్స్, హెల్త్ సపోర్ట్, అంబులెన్స్ మార్గాలు, ఫైర్ సర్వీసెస్‌తో సమన్వయం వంటి అంశాలను కూడా సమీక్షించారు. భక్తుల సౌకర్యం, భద్రత, శాంతి భద్రతలే పోలీసు శాఖకు అత్యంత ప్రాముఖ్యం అని, వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా మొత్తం పోలీసు బలగాలు అప్రమత్తంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు.

బస్ సెల్టర్‌లు ప్రయాణికులకా...

తాగుబోతులకా...?

విశాలాంధ్ర-దక్కిలి : మండలంలోని ఉన్న బస్ సెల్టర్స్ తాగుబోతుల నిలయంగా ఉందని సిపిఐ నాయకులు చిన్నం. పెంచలయ్య,బాలకృష్ణ లు మండ్డి పడ్డారు. మండలంలో ని చెన్నసముద్రం, మోపారు లింగసముద్రం బస్ సెల్టర్స్ ఇలానే ఉన్నాయి అని తెలిపారు. మత్తు పానియాలు బస్సు సెల్టర్ లు పై పోలీసులు పరివేక్షణలో ఉఃడాలని కోరారు. సిపిఐ నాయకులు ఎస్. వి నరసింహులు కోరుకున్నారు.

ఏఐటీయుసి నిర్వహిస్తున్న సెమినార్‌ను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

- కరపత్రాలను విడుదల చేసిన నాయకులు

విశాలాంధ్ర-తిరపతి సిటీ: సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ ఈనెల 16వ తేదీన బైరాగి పట్టెడ గంధమనేని శివయ్య భవన్ లో నిర్వహించే సెమినార్‌ను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేసిన ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి కే.రాధాకృష్ణలు మాట్లా డుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన ఏఐటియుసి 106వ సంవత్సరంలో అడుగు పెట్టింది ఈ నూట ఆరు సంవత్సరాల ఏఐట యుసి చరిత్రలో అనేక పోరాటాలు అనేక చట్టాలు సాధించిందని కార్మిక వర్గానికి అండగా నిలబడిందని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు 29 చట్టాలను పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రంలో బిజెపి సర్కార్ తీసుకురావడం జరిగిందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అన్ని కేంద్ర కార్మిక సంఘాలతో కలిసి ఏఐటీయూసీ పాల్గొంటూనే స్వతంత్ర కార్యక్రమాలను నిర్వహించిందని ఐదు సార్వత్రిక సమ్మెలు జరిగాయని కార్మిక వర్గాన్ని చైతన్య పరిచే క్రమంలో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్‌లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం ప్రజా సంఘాలు మేధావులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ అనుకూల విధానాలు ప్రతిపక్షంలో ఉండగా ప్రజలను రెచ్చగొట్టి పోరాడండి రాబోయేది మా ప్రభుత్వం అండగా ఉంటుంది అని పెద్ద ఎత్తున సభలు సమావేశాలు జరిపి ఊగి ఊగి ఉపన్యాసాలు చెప్పిన నాయకులు పత్తా లేకుండా పోయారని మొద్దు నిద్ర పోతున్నారని అధికారం రాగానే ప్రజా ఉద్యమాలను అణచివేస్తూ తప్పుడు ప్రచా రాలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం పోరాటా లలో కార్మిక వర్గం కదిలి రావాల్సిన అవస ం ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలు మూడు వ్యవసాయ నల్ల చట్టాల కు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సాధించ వలసిన పోరాటాలకు రూపకల్పన చేయడంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కార్మిక వర్గానికి దిశా దశ నిర్ణయిం చడంలో భాగంగా ఇప్పటికే విశాఖపట్నం గుంటూరు రాష్ట్రస్థాయి సెమినార్లను నిర్వహించిందని ఈనెల 16వ తేదీన తిరుపతి బైరాగి పట్టెడలో గల గంధమ నేని శివయ్య భవన్లో సెమినార్లు నిర్వహించ డం జరుగుతుందని ఈ సెమినార్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాద్ రెడ్డి ఏఐటి యుసి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీంద్ర నాథ్ వెంకటసుబ్బయ్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు రామానాయుడు ఏఐటీయూసీ జిల్లా ఇన్చార్జ్ నాగ సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొంటారని అలాగే " హిందూ మతం - హిందు త్వం ఒక్కటేనా ఈ అంశంపై ప్రొఫెసర్ కామ్రేడ్ రాజశేఖర్ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం కార్మిక చట్టాలు ప్రభుత్వ విధానాలు కార్మిక వర్గంపై వాటి ప్రభావం అన్న అంశాన్ని చలసాని రామారావు వివరిస్తారని ఈ సెమినార్కు జిల్లాలోని కార్మిక వర్గ నాయకత్వం అలాగే ప్రజాసంఘాల నాయకులు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు ఇంకా ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్ ఎన్.డి.రవి. ఎన్ శివ గోవింద స్వామి, ఉదయ్ కుమార్, చంద్రబాబు నగర నాయకులు శ్రీనివాసులు రైల్వే బాల, అల్లా బకన్, ఆర్ వి రమేష్, రామచంద్రయ్య, పురుషోత్తమ రెడ్డి, ప్రమీల, వాణి, తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాలెం జనసేన శ్రేణుల ఆత్మీయ కలయిక

- త్వరలో 70 మంది పార్టీలోకి

విశాలాంధ్ర - బంగారుపాలెం: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాలెం మండల జనసేన పార్టీ నాయకులు సోమవారం రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ పుష్ప అక్క ని ఆత్మీయ కలయికలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు కీలక సమస్యలు, కొంతమంది కార్యకర్తల ఆరోగ్య సమస్యలు మరియు రానున్న స్థానిక ఎన్నికలకు సంబంధి ంచిన వ్యూహాలపై సమగ్ర చర్చ జరిగింది. ముఖ్య విషయాలు:పార్టీ బలోపేతం: బంగారుపాలెం మండలంలో జనసేన పార్టీ బలోపేతం దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి. దీనిలో భాగంగా, మండలంలో 60 నుంచి 70 మంది వరకు ఇతర పార్టీల నుంచి జనసేన పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేశారు. అధినేత దృష్టికి: ఈ నూతన సభ్యులను పార్టీలోకి ఎలా ఆహ్వానించాలనే అంశంపై చర్చించి, ఈ సమాచారాన్ని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి, వారి సూచనల మేరకు ముందుకు వెళ్లాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బంగారుపాలెం మండలం జనసేన నాయకులు, మండల ప్రధాన కార్యదర్శులు పవన్ కుమార్, కిరణ్ విహారి, అనిల్ కుమార్‌తో పాటు సతీష్, జగదీష్, యువరాజు మరియు సీనియర్ నాయకులు శాంతమూర్తి అన్న ముఖ్యంగా పాల్గొన్నారు.?జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

అర్హులకే పింఛన్ భరోసా దళారులు నమ్మకండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర- చిత్తూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులకు మాత్రమే అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు, ఆరు దశలలో పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సదరం ధ్రువ పత్రాలు వైద్య బృందాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇంకా 5200 మంది వికలాంగులు పెన్షన్ల కొరకు దరఖాస్తులు సమర్పించారని పేర్కొన్నారు, త్వరలో వికలాంగుల పరికరాల కొరకు అందజేయడానికి 6 కోట్ల,50 లక్షల రూపాయలు విలువ గల పరికరాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వికలాంగులకు తెలిపారు. ప్రతినెల దివ్యాంగులకు సుమారు 21 కోట్ల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామని వివరించార జిల్లాల మొత్తం 34,538 మంది దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుకు మరికొన్ని మండలాలు అనుకూలం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును విస్తరించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల మేరకు శాస్త్రవేత్తల బృందం జిల్లాలోని పలుమండలాలను పరిశీలించింది. చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రవారిపాలెం, తిరుపతి రూరల్, రేణిగుంట, సత్యవేడు మరో 7 మండలాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉండినట్లు అధికారులు తెలిపారు. పరిశీలనలో మట్టి స్వభావం, నీటివనరులు, వాతావరణ పరిస్థితులను పరిశీలించగా, ఈ మండలాల్లో ఆయిల్ పామ్ సాగు విజయవంతంగా సాగగలదని నిపుణులు అభిప్రాయ పడ్డారు. సంబంధిత నివేదికను త్వరలో ప్రభుత్వానికి పంపనున్నారు. జిల్లాలో 3ఎఫ్, గోద్రెజ్ ఆగ్రోవెట్, ఏఎంఆర్ ఆగ్రోస్ కంపెనీలు రైతులకు మొక్కల సరఫరా, సాంకేతిక సూచనలు, గుత్తి కొనుగోలు సేవలు అందిస్తున్నాయి. ప్రభుత్వం ఉచిత పామ్ మొక్కలు, పంట నిర్వహణ సహాయం, సబ్సిడీలు వంటి రాయితీలను కూడా ఇస్తోందని, ఈ అవకాశాలను రైతులు వినియోగించుకుని అధికలాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి సూచించారు.

సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర- తొట్టంబేడు: దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని సహకారసంను ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియర్ ఐక్యవేదిక జేఏస్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ జీవో నెంబరు 36 వెంటనే అమలు చేసి 2019, 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి అప్పటి వరకు మధ్యంతర భ ృతి ఇవ్వాలన్నారు. సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్ మెంట్ వయ ను 62ను అమలు పరచాలన్నారు. ప్రతి కుటుంబానికి రూ.20లక్షలు టర్మ్ ఇన్సూరెన్సు పాలసీ చేయించి వారి కుటుంబాలకు భరోసా కల్పిం చాలన్నారు. 2019 తరువాత సంమాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్యక్షులు చిరంజీవిరెడ్డి, తంగేళ్లపాళెం, కాపుగున్నేరి, కోవనూరు, కాటూరు సహకార సం మాల ఉద్యోగులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మ ృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూథి వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంక రించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించు కున్నారు. ఈకార్యక్రమంలోఆలయ ఆ్యధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ప్రియాంక బాధ్యతలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ప్రియాంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి స్పెషల్ బ్రాంచ్ పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రియాంక బదిలీపై ఇక్కడికి వచ్చారు. దీంతోపాటు రెండు రోజుల క్రితమే చంద్రగిరి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న తరుణ్,బుచ్చినాయుడు కండ్రిగ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సుధీర్ కుమార్ రెడ్డి కూడా శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కాగా ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న అరుణ్ కుమార్ రెడ్డిని బదిలీ చేశారు. దీంతో శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్కు ముగ్గురు ఎస్సైలు బాధ్యతలు చూడనున్నారు. శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు పుంజుకోవడం, పారిశ్రామీకరణ వేగవంతం కావడంతో భద్రతను మరింత పటిష్టం చేయడంలో భాగంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్కు ముగ్గురు ఎస్సైలను నియమించారు.

నిత్యవాసర పిల్లలకు మనోధైర్య మన భాద్యత

విశాలాంధ్ర-దక్కిలి: నిత్యవాసర పిల్లలకు మనోధైర్య మన భాద్యత అని మండల విద్యాశాఖ అధికారి -1కె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యంగులకునోధైర్యంపై సమీక్షించారు. ఈసందర్భంగా మండలశాఖ అధికా రులు పలు సుచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా, ఐఈఅర్టీ జె. వాసవి ఫీజితేరఫిస్ట్ సరితా, సిజీవి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వంద రోజులలో మెరుగుపడాలి

- రెండోవ ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రోజువారీ ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ ఉదయం ఒక పాఠ్యాంశంపై రెమిడియల్ క్లాసులు, మిగిలిన గంటల్లో ప్రధాన సబ్జెక్టులపై దృష్టితో ఏకాగ్రత పెంచుకోవాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వందరోజుల కార్యాశరణ ప్రణాళికలో భాగంగా హిందీ పరీక్ష రెండవ మండల విద్యాశాఖ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలంటే భయం పోగొట్టి, పరీక్షలపై ఏకాగ్రత పెంచే కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక ప్రాణాలకు వంద రోజులు కార్యచరణ రోజువారి రెమెడియఎల్ తరగతులు సబ్జెక్టులు వారిగా ప్రాక్టీస్ ఏకాగ్రత పెంచి విద్యార్థును మెరుగు పరుచుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పదో తరగతి పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఈ సాధన సహాయపడుతుందన్నారు. పదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రథమ ద్వితీయ స్థానాలకు తీసిన రావడానికి ప్రత్యేక ప్రణాళికల ద్వారానే సాధ్యమన్నారు.

శేఖర్ నాయుడుపై అట్రాసిటీ కేసు నమోదుచేయాలి

- దళిత మహిళపై దాడి హేయం

- దళితుల భూమిని దళితులకు అప్పగించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-గూడూరు/దక్కిలి : దక్కిలి మండలం చెన్న సముద్రంకు చెందిన దళిత మహిళ వరలక్ష్మి పై దుర్మార్గంగా దాడి చేసి హత్య చేయాలని చూసిన శేఖర్ నాయుడు ను తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు డియస్పి కార్యాలయం ఎదుట బాధిత కుటుంబ సభ్యులతో కలిసి శేఖర్ నాయుడిని అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ దక్కిలి మండలం తురకపల్లి చెన్న సముద్రం గ్రామానికి చెందిన దక్కిలి తిరుపాలు కు చెందిన భూమిని అదే ప్రాంతంలో ఉన్న మిట్ట పాలెం కు చెందిన శేఖర్ నాయుడు అనే వ్యక్తి దౌర్జన్యంగా గత రెండు సంవత్సరాలుగా దున్ని సాగు చేసుకుంటున్నాడు అన్నారు. దళిత కుటుంబాన్ని ఆ భూములోకి రానివ్వకుండా దౌర్జన్యంగా అధికార బలంతో వారిని అనేకమార్లు ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అన్నారు. ఈ విషయంపై అనేకమార్లు రెవెన్యూ అధికారులు పోలీసులు సక్రమమైన పద్ధతులు సమస్యను పరిష్కరించక పోవడంతో డిసెంబర్ ఒకటో తారీఖున దళితులకు చెందిన భూమి దగ్గరకు తిరుపాలు భార్య వరలక్ష్మి వెళ్లినందుకు గాను శేఖర్ నాయుడు, వారి బంధు వర్గం వ్యవసాయ భూమి వద్దకు వచ్చిన భార్యాభర్తలు ఇద్దరినీ దారుణంగా బురద కయ్యలో వేసి తొక్కి కొట్టి, కోడి కత్తులతో చంపాలని ప్రయత్నించారన్నారు. వారు గట్టిగా కేకలు వేయడంతో వారు వదిలిపెట్టి వెళ్లారు. ఇంత దారుణానికి వడి గట్టిన శేఖర్ నాయుడు ను పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ చట్టం కింద మరియు హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో దళితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. దళితులు గత 60, 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమి వివరాలను ప్రభుత్వం సమగ్రంగా గుర్తించి దళితులకు చెందిన అసైన్డ్ భూమిని తిరుపాలు కుటుంబం సాగు చేసుకొనుటకు రెవిన్యూ వారు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని అధికార దర్పణంతో కులాహంకార ధోరణితో శేఖర్ నాయుడు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఎస్సీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని దూషిస్తూ ఉంటాడని దక్కిలి మండల వ్యాప్తంగా ప్రచారంలో ఉందన్నారు. వరలక్ష్మి అనే మహిళను అతి దారుణంగా కొట్టడం భూమిలోకి వస్తె చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేయడం శేఖర్ నాయుడుకు తగదని హెచ్చరించారు. మావిళ్ళ వారి పల్లి శేఖర్ నాయుడు తక్షణమే దళితుల భూమిని దళితులకు అప్పగించకపోతే సిపిఐ నాయకత్వంలో ఎర్రజెండాలు నాటి దళితుల భూమిని దళితులకు అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఇ.నాగేంద్ర, సమతా సైనిక దళ్ నియోజకవర్గ అధ్యక్షులు చిట్టేటి రాజా, మండల అధ్యక్షులు మోరా సుబ్బారావు, దక్కిలి తిరుపాలు, వరలక్ష్మీ, ఎన్.శ్రీనివాసులు ఎన్.రమణ య్య టి.శ్రీనివాసులు, డి.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- సత్యవేడు: భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా రైతులు ఎరువులను వినియోగించుకోవాలని జిల్లా భూసార కేంద్రం సహాయక వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి కోరారు. సోమవారం మండల పరిధిలోని పుదుకుప్పం గ్రామంలో స్థానిక వ్యవసాయ శాఖ ఏవో మురళి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ పంటలు సాగు కోసం భూసార పరీక్షలు తప్పనిసరి అన్నారు. దీనివల్ల పంట పొలాల్లో పోషక శాతం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పైగా రైతులకు సాగు ఖర్చు కూడా తగ్గుతుంది అన్నారు. ఆహార భద్రత కూడా పొందవచ్చునన్నారు. వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువు వాడుకోవడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుంద న్నారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఇదే తరహాలో కాలమ నాయుడుపేట గ్రామంలోని భూసార పరీక్ష ఫలితాలుపై అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, సిబ్బంది, సత్యవేడు మండల రైతు సేవాకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

రాచపాలెం చెరువులో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని రాచపాలెం గ్రామ పంచాయతీ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మ ృతదేహాన్ని రాచపాలెం గ్రామస్తులు సోమవారం గుర్తించారు. ఈ విషయాన్ని ఓజిలి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ చేరుకుని మృతదేహాన్ని వెలికి తీయించారు. చనిపోయిన వ్యక్తి నల్లని ప్యాంటు, నల్లని బన్నీ, వేసుకొని తెలుపు రంగు కలిగి ఉన్నాడు, పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఏడు గంగమ్మల జాతరకు సర్వంసిద్ధం

- భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరకు సర్వం సిద్ధం చేశారు. జాతర కమిటీల ఆధ్వ ర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకే ప్రాంతంలో ఏడు గంగమ్మలను ఏర్పాటు చేయడం... జాతర నిర్వహిం చడం జరగదు. ప్రతి యేటా మార్గశిర మాసంలో శ్రీకాళహస్తిలో జాతర జరుగుతుంది. పట్టణంలోని ఏడు గంగమ్మల గుడి నుంచి మంగళవారం రాత్రి గంగమ్మలు బయలుదేరి ఏడు ప్రాంతాలకు వెళ్తాయి. బుధవారం తెల్లవారుజాముకు గంగమ్మలు ఆయా ప్రాంతాలకు చేరుకున్న తర్వాత భక్తుల దర్శనం ప్రారంభమవుతుంది. ఒక్కో గంగమ్మకు ఒక్కో జాతర కమిటీ ఉంటుంది. భక్తుల ద్వారా విరాళాలను సేకరించి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలో చాటింపు జరిగింది. ఏడు ప్రాంతాల్లోని గంగమ్మ తెట్టు రాయి వద్ద నిర్వాహకులు పూజలు చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సారెను సమర్పిస్తారు. బుధవారం సాయంత్రం తర్వాత ఊరేగింపు, నిమజ్జనం ఉంటుంది. జాతర సందర్భంగా 250 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు. గంగమ్మలను నిలిపే ప్రాంతాల వద్ద చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు.

సబ్సిడీతో రైతులకు ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెద్ద వెలగటూరు నందు సోమవారం రైతు సేవా కేంద్రం సహాయకులు చంద్ర నాయక్ మరియు తెలుగుదేశం నాయకులు భాను ప్రతాప్ రెడ్డి వారి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ ధర కి ఉలవలు పంపిణీ చేశారు 10 కేజీలు ఉలవలు ధర 120 రూపాయలు. రైతులు తప్పనిసరిగా పండించుకోవాలని వారు కోరారు పంట నమోదు రైతు సేవా కేంద్రాల్లో చేయబడును విషంతో విత్తన శుద్ధి చేయబడింది కావున రైతు పశువులు కానీ తినడానికి కానీ వాడకూడదు రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ మోహన్ రెడ్డి చందు యాదవ్ వరదారెడ్డి రాజుపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డిసచివాలయసిబ్బందిశ్రీకాంత్ పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు

రాహు-కేతు పూజల్లో నరసన్నపేట ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో సోమవారం నరసన్నపేట బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టేసాయి ప్రసాద్, ఆలయ ప్రోటోకాల్ ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

పిచ్చాటూరు నూతన ఎస్సైగా రాఘవేంద్ర

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు పోలీస్టేషన్ నూతన ఎస్ఐ గా రాఘవేంద్ర సోమవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాఘవేంద్ర మాట్లాడు తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధి నిర్వహణలో రాజీ లేకుండా కృషిచేస్తామన్నారు. పిచ్చాటూర్ భద్రతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక మైన రీతిలో భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలో ఏవైనా భద్రతా పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-పూతలపట్టు: వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కోటి సంతకాల సేకరణ సోమవారం ఐరాల మండలం 35 ఎల్లంపల్లి పంచాయతీ దిటివారి పల్లి గ్రామం నందు పూల దేవా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు.

రంగినేని చెంచయ్యనాయుడుకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమింపబడిన రంగినేని చెంచయ్య నాయుడును సోమవారం రేణిగుంటలో టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. చెంచయ్యనాయుడు ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించాలని వారు కోరుకున్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాధవరెడ్డి, హామీద్, సీనియర్ నేతలు రామస్వామి, చిన్నారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పుష్పనాదం, కన్నారెడ్డి, మునిస్వామి నాయుడు, బుచ్చినాయుడు, సి.టి. సుబ్రహ్మణ్యం, దినేష్, కిరణ్, చైతన్య, నెల్లూరు సుబ్రహ్మణ్యం, మేరీబాబు పాల్గొన్నారు.

పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ పెద్దకర్మలో సోమవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పెద్దకర్మ కార్యక్రమం కడప జిల్లా పొట్లదుర్తి గ్రామంలో జరిగింది. ఇందులో భాగంగా చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కూడా ఈ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని చింతకుంట రత్నమ్మకు నివాళులు అర్పించారు.

క్వారీలకు ఎలా అనుమతులిస్తారు..?

గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పశువులమేత భూమిని క్వారీలకు అనుమతులు ఎలా ఇస్తారూ... మేత భూమి కాపాడాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట భవాని శంకరాపురం గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతా రాజయ్య, రైతులు మాట్లాడుతూ భవాని శంకరాపురం గ్రామ రెవెన్యూ లేక దాఖలలో సర్వేనెంబర్ 28/పి నందు సుమారు 23 ఎకరాలు పశువులు మేత భూమిని గ్రామ సభ ద్వారా ఎలాంటి విచారణ చేపట్టకుండా స్థానికేతులకు ఎలా అనుమతులు ఇస్తారంటూ రెవెన్యూ అధికారులు నిలదీశారు. పశువుల మేత భూమిలో క్వారీ అనుమతులు ఇవ్వాలంటే, ముందుగా ఆ భూమికి సంబంధించి స్థానికుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామంలోని దళితులు కొంత మంది సాగు చేస్తున్నారు మరి కొంతమంది నీలగిరి తగిలించెట్లు, సాగులో ఉన్నారు, ఆ పొలాలకి అర కిలోమీటరు దూరం మేరకు చుట్టుపక్కల సాగు భూములున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ముందస్తుగా తహసిల్దార్ కి క్వారీల అనుమతి ఇవ్వకూడదని కోరమన్నారు, శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన లోకేష్ యాదవ్ అనే వ్యక్తికి అభ్యంతర ధ్రువీకర పత్రం పనులకు అభ్యంతరం లేదని తెలిపే చట్టపరమైన పత్రం, ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. ముఖ్యంగా పశువులకు మేతకు జీవనాధారమైన భూమికి ఎలా అభ్యంతర ధ్రువ పత్రాలు ఇస్తారన్నారు. గ్రామస్తులు, రైతులు అభిప్రాయాలు అభ్యంతరాలు తెలుసుకోకుండానే సుమారు 50 లక్షల రూపాయలకు పశువుల మేతకు జీవనాధారమైన భూమిని ఎలా అమ్మేస్తారని గ్రామస్తులు వాపోయారు. పరిస్థితులు అనుకూలించక పోవడంతో సర్దుబాటు దిశగా ఎస్సై హరిప్రసాద్ పోలీసులతో తహసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి నిరసనకారులకు సర్దుబాటు చేశారు. ఎస్సైతో వీరు మాట్లాడుతూ పశువుల మేత భూములను క్వారీలకు అనుమతించడం చాలా వివాదాస్పదమైన విషయం. ఇది ప్రజల జీవనోపాధిని ప్రభావితం చేస్తుందన్నారు. కాబట్టి, ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీదేవి తో గ్రామస్తులు మాట్లాడుతూ నోరులేని మూగజీవాలకు మేత కోసం ఏర్పాటు చేసుకున్న 23 ఎకరాల భూమి క్వారీలకు అనుమతించడం అన్యాయం అని ప్రశ్నించారు ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై తహసిల్దార్ శ్రీదేవి స్పందిస్తూ, క్వారీ అనుమతులకు అభ్యంతర ధ్రువ పత్రం ఇచ్చింది నిజమే.. గ్రామస్తులు వ్యతిరేకిస్తే గ్రామానికి మించి అధికారులు ఏమి చేసేది లేదు కాబట్టి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి దీనిపైన మరోసారి సర్వే చేపట్టి అవసరాన్ని బట్టి అనుమతులు ఇస్తామని వెల్లడిపరిచారు. భవాని శంకరాపురం గ్రామస్తులకు సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మద్దతునిచ్చారు. శేఖర్ నాయుడు, చింతా రవి, చింతామణి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత యూనివర్సిటీ ఘటనపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వెలుగులోకి వచ్చిన లైంగిక వేధింపుల ఘటనపై విద్యార్థి సంఘాలు సోమవారం భారీగా ఆందోళనకు దిగాయి. ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ డిగ్రీ తొలి సంవత్సరం విద్యార్థినిపై లైంగిక దాడి జరిపినట్టుగా ఆరోపణలు రావడంతో, విద్యార్థి సంఘాలు విశ్వవిద్యాలయం గేటును ముట్టడించాయి. బాధితురాలు గర్భవతిగా మారిన తర్వాత టీసీ తీసుకొని స్వగ్రామ రాష్ట్రానికి వెళ్లిపోయినట్లు సమాచారం. ఆందోళనకు వచ్చిన విద్యార్థులను పోలీసు బలగాలు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థి నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అదనపు పోలీసులు మోహరించారు. శాంతియుత ఆందోళన చేస్తున్న తమపై హెడ్ కానిస్టేబుల్ బాలమురళి దురుసుగా ప్రవర్తించినందుకు ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు డిమాండ్ చేశారు. లైంగిక దాడి ఆరోపణల నేపథ్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లక్ష్మణ్‌కుమార్, శేఖర్ రెడ్డిలను తక్షణమే సస్పెండ్ చేసి, ఉద్యోగాల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఘటనను దాచిపెట్టే ప్రయత్నాలను సహించబోమని, బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశాయి. యాజమాన్యం ఈ ఘటనను అత్యంత గంభీరంగా పరిగణిస్తోందని, ప్రాథమిక నివేదిక ఆధారంగా విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. విచారణ నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ ఘటనతో విద్యార్థి సమాజంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ఆందోళన కార్యక్రమంలో విద్యార్థి నేతలు డాక్టర్ ఓబుల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సుందర్ రాజు, శివకుమార్, స్వరూప్ కుమార్, యశ్వంత్ రెడ్డి, వినోద్ కుమార్, చంగల్ రెడ్డి, రఫీ, ప్రదీప్ కుమార్, భాస్కర్ యాదవ్, ఉత్తరాది విజయ్, నాగేశ్వరరావు, హరి నాయక్, తిరువర్ధన్ రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆసరాగా నిలవాలి

విశాలాంధ్ర-సత్యవేడు: సమాజంలోని ప్రతి ఒక్కరు దివ్యాంగులకు ఆసరాగా నిలవాల్సిన అవసరం ఉందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. సోమవారం మండల పరిధిలోని నరసరావు అగ్రహారం పాఠశాలలో ఎంఈఓ రవి అధ్యక్షతన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడు తూ అంగవికలత కేవలం ఒక వ్యక్తి శారీరక మానసిక సంభాషణ సంబంధమైన పరిమితుల వల్ల ఎదుర్కొనే పరిస్థితిని మాత్రమే సూచించదన్నారు. అయితే అంగవిక లత పిల్లలు ఉన్న తల్లిదండ్రులు వారికోసం కొంత సమయాన్ని వెచ్చించాల్సి ఉందన్నారు. అనంతరం ఇరుగుళం గ్రామంలో నడుస్తున్న స్వఛరేద సంస్థ అందించిన వితరణతో భోజన ప్లేట్లు దివ్యాంగుల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఉష,ఫిజియోథెరపిస్టు విజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం సురేష్, ఐఇఆర్టీలు దివ్యకుమారి, వెంకటరత్నం, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

తెదేపా రాష్ట్ర కార్యదర్శి హేమేంబరధర రావు

విశాలాంధ్ర-చంద్రగిరి: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తున్నదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి హేమేంబరధర రావు పేర్కొన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వనాశనం చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆ లోటును పూరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. లిక్కర్ స్కాం మొదలు తిరుమల హుండీ చోరీ, పేదల బియ్యం అక్రమ రవాణా వరకు ఏ రంగంలో చూసినా అప్పటి వైకాపా ప్రభుత్వ నాయకుల అవినీతికి హద్దే లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి లోకేష్ మంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి పారిశ్రామికవేత్తలు ఉత్సాహం చూపెడుతుండటం సంచలనాత్మక మైనదన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి భయపడి వెనకాడితే ప్రస్తుతం ముఖ్యమంత్రి భరోసాతో ముందుకు వస్తుండటం విశేషమని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్న ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు తో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసికెళ్లటం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతే అని అధికారకంగా ప్రకటించటం చంద్రబాబు నాయుడు పాలనా తీరుకు నిదర్శనం అన్నారు. బాబు పై నమ్మకంతో లక్షలాది కోట్ల పెట్టుబడి లు రావడం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో రాష్ట్ర ప్రజలలో ఆయనపై నమ్మకం ఏర్పడి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండటం ఖాయమని జోష్యం చెప్పారు.

ఉపశమన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: బోధన విధానంలో కొత్త పద్ధతులు విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను రిఫ్రెష్ చేసి మెరుగుపరచడానికి ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో రెండు రోజులు వృత్తిలో నైపుణ్యాలు మెరుగు పరచుకోవ డానికి ఉపశమనం శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల రిఫ్రెష్మెంట్ టీచ్ టూల్స్ శిక్షణ లో భాగంగా మొదటి రోజు కార్యక్రమంకు ఓ.పుష్పలత జి.సి.డి.ఓ, డి.శిల్ప, ఐ.టి,సెల్ శిక్షణా శిబిరంను సందర్శించారు. టీచ్ టూల్ ద్వారా టీచర్లు వృతిలో నైపుణ్యాలు మెరుగు పరచుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ శిక్షణ ఈ శిక్షణలో బోధనలో సాంకేతిక సాధనలను సమర్ధవంతంగా ఉపయోగించడం కొత్త వ్యూహాలను అమలు చేయడం వంటివి శిక్షణ చేపట్టారు.మండల విద్యాశాఖాధికారి శ్రీ రవీంద్రనాథ్, కోర్సు డైరెక్టర్ శ్రీ ముని సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య ల పర్యవేక్షణలో బిఎన్ కండ్రిగ, తొట్టంబేడు మరియు వరదయ్య పాలెంకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సి.ఆర్.ఎం.టి.లు మొత్తం 54 మంది పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు, క్రీడా సామగ్రి విరాళం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరహరిపేటలో విద్యార్థుల అవసరాలను దృష్టి లో ఉంచుకుని పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు దానశీలులు ముందుకొచ్చారు. ముత్తువాల్లూరు ఎస్. కుప్పు స్వామి నాయుడు కుమారులు, పూర్వ విద్యార్థులైన ఎస్.బాబు నాయుడు, ఎస్.నీరజాక్షులు నాయుడు పాఠశాలకు అవసరమైన రూ.45 వేలు 100 ప్లాస్టిక్ కుర్చీలు, రూ.30 వేలు విలువ గల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడా సామగ్రి విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.దుర్వాసులు, పీడీలు రవి, గురుప్రసాద్, ఉపాధ్యాయ బృందం దాతలను అభినందించారు. ఈ కార్యక్రమానికి గుడిపాల మండల విద్యాశాఖ అధికారులైన ఎంఈఓ హసన్ బాషా మరియు ఎంఈఓ-2 గణపతితో పాటు నౌషద్ హాజరై ఈ సేవాభావాన్ని ప్రశంసించారు.

రాష్ట్ర మొదలియార్ సంఘం డైరెక్టర్లకు సన్మానం

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన కుప్పం నియోజకవర్గానికి చెందిన చెక్కునత్తం మణి మరియు వినోద్ లకు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణ మరియు మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ తదితరులు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో సోమవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి లోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ లో సముచిత స్థానం కల్పించి వారి కష్టానిక గుర్తింపుగా గౌరవించడం సంతోషదాయకమని పేర్కొన్నారు అదేవిధంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండల కేంద్రంలో సోమవారం రైతు సేవా కేంద్రం నందు తిరుపతి జిల్లా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో పిచ్చాటూరు మండలం వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి పర్యవేక్షణలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే, ఆర్యగం కూడా మెరుగుపడుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యం కూడా కాపాడుతుందని తెలియజేశారు. ఖరీఫ్ 2025లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవ కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ భూసార పరీక్ష ఫలితాలు తీసుకోవాలని, వాటి ఆధారంగానే ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మేలుమాయిలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామంలో శనివారం మదర్ థెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు గత వారం రోజులుగా మండలంలో వివిధ గ్రామాల్లో పలు సేవకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సోమవారం మేలుమాయి గ్రామంలో పశువులకు బుటాక్స్ స్ప్రే చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్, దేవేంద్ర రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

కాణిపాకం నూతన పాలకమండలి సమావేశంలో

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

విశాలాంధ్ర-పూతలపట్టు: పాలక మండలి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్. పాలకమండలి సమావేశం కాణిపాక ఈవో పెంచల కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. కాణిపాక పాలక మండలి సమావేశంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బోర్డు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కాణిపాక పాలకమండలి ఏర్పాటు చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం విధివిధానాల పైన, ఆలయ సాంప్రదాయాల పైన, పూజ విధి విధానాల పైన అర్చకులు, పాలక మండల సభ్యులు చర్చించడం జరిగిందన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకంలో వేద పాఠశాల ఏర్పాటుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారని నిత్యం వేద పారాయణం చేయుట వలన భక్తులలో మరింత భక్తి భావం పెరుగుతుందని తెలిపారు.రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో ఆలయ పుష్కరిణి నిర్మించునున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో అతి త్వరలో అతిథి గృహము, రెండు సామూహిక కళ్యాణ మండపాలు దేవస్థానం వారిచే నిర్మించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఆలయం ముందున్న కోనేరుని తూర్పు ఈశాన్య బాగానే నిర్మించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆలయ ఉత్సవమూర్తులను ఊరేగింపు దశలో వేల సంఖ్యలో భక్తులు దర్శించుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కాణిపాక ఆలయ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాల పట్ల ఆనందంగా ఉందని హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మని నాయుడు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పెరుమాళ్ సుబ్బారెడ్డి, ఉట్ల నాగరాజు నాయుడు, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పద్మలత చంద్రకళ, కుప్పంనరేష్ కుప్పం వసంతమ్మ, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, శ్రీ వాణి, సునీత ఎఈఒలు హరి మాధవరెడ్డి ధనపాల్ ప్రసాద్అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని నరహరి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు పీఎం శ్రీ పథకంలో భాగంగా మట్టి నమూనా పరీక్షల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి నమూనాలు తీయు విధానం, మట్టి విశ్లేషణ పద్ధతులు, ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి అంశాలపై నిపుణులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం అధికారి వి. లక్ష్మీ ప్రసన్న హాజరై, మట్టి పరీక్షల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యకరమైన పంటల సాగుకు మట్టి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులు మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. సంగీతం, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఎంఈఓ - 2 గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.దుర్వాసులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని, మట్టి పరీక్షల ఆవశ్యకతలు, ఉపయోగాలను తెలుసుకున్నారు.

పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-పలమనేరు: గంజాయి ముఠా చేతిలో అతి దారుణంగా హత్య చేయబడిన ప్రజా కళాకారుడు పెంచలయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, కార్యదర్శి మణి డిమాండ్ చేశారు. సోమవారం పలమనేర్ పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు జిల్లా యువజన నాయకులు సోమరాజు అధ్యక్షతన పెంచలయ్య హత్య విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి. మునిరత్నం, సరస్వతి, అనసూయ, పార్థసారథి, నారాయణ శెట్టి, గుర్రం సుబ్రమణ్యం, మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పెట్రేగిపోతున్న గంజాయి ముఠా కార్యకలాపాలను నివారించడానికి ఒక కళాకారుడుగా తన నైపుణ్యతను ప్రదర్శిస్తూ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వ్యక్తిని హత్య చేస్తే ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఎలక్ట్రీషియన్ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న పెంచలయ్య మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా గాని పరామర్శించింది గాని, హత్యను ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి పెంచలయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద, అమానుల్లా, సూర శ్రీనివాసులు, శాంతమ్మ, జగదీశ్వరి, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం కూతే గాని పల్లెకు చెందిన మాజీ ఎంపీటీసీ రమేష్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. ఈ సందర్భంగా శాంతిపురం మండల నాయకులు, కార్యకర్తలు రమేష్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. వైసిపి బలోపేతానికి పార్టీ క్యాడర్ తో కలిసి పనిచేస్తానని,త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

విద్యార్థుల ప్రతిభ వికాసానికి వేదికగా హిందీ ప్రతిభ పరీక్ష

విశాలాంధ్ర-కేవీబీ పురం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.వి.బి. పురం నందు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం హిందీ ప్రతిభ అన్వేషణ పరీక్షను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షలో సుమారు 80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు, అనంతరం జిల్లాస్థాయిలో విజేతలైన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి, అలాగే దేశ స్థాయికి పంపనున్నట్లు ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు అనిత, గోవర్ధన్ శెట్టి కీలకపాత్ర పోషించగా, ఉపాధ్యాయులు భువన్, కృష్ణ, బాబు, సరోజ, నాగరాజు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

క్రీడా ప్రభంజనం సృష్టించిన చారాల ఉన్నత పాఠశాల

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని చారాల ఉన్నత పాఠశాల నందు ఈ విద్యాసంవత్సరంలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్‌లో చారాల ఉన్నత పాఠశాల నుండి కబడ్డీలో అండర్ 17 బాలికల విభాగంలో అర్చన 9 క్లాస్, జిల్లా జట్టుకు ఎంపికై నవంబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు కర్నూల్ లో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానం నిలవడంలో తమ వంతు పాత్ర పోషించడం జరిగింది. అలాగే అండర్ 14 బాలురు విభాగంలో అనిల్ కుమార్ 8 క్లాస్ చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికై మాచర్లలో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగింది.. దశాబ్ద కాలంగా చారాల ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులు లేరని.. తిరిగి చారాలకి క్రీడల్లో పూర్వ వైభవం తీసుకువస్తామనేసి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రేణుక, మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర బాబు తెలియజేశారు.. అలాగే ఆ ఇద్దరు క్రీడాకారులను.. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి దుస్సాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సహదేవయ్య, సుబ్రహ్మణ్యం, మార్ కొండయ్య, ప్రతిమ, వరలక్ష్మి, వీణ, శ్రీదేవి, రత్నమ్మ,హయషా..అందరూ పాల్గొనడం జరిగింది..

పేరూరు చెరువు కలుషితంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలంలోని పేరూరు చెరువు భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని మండల ప్రజా పరిషత్ తిరుపతి రూరల్ అధ్యక్షులు ఎం.చంద్రమోహన్ రెడ్డి (బాబు రెడ్డి) ఆందోళన వ్యక్తం చేస్తూ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ నందు వినపత్రం సమర్పించారు. పేరూరు చెరువులోకి వివిధ ప్రాంతాల నుండి మురుగునీరు, కాలువ నీరు నిర్బంధంగా ప్రవహిస్తోందని, పేరూరు చెరువు 500 ఎకరాలకు పైగా ఆయకట్టును కలిగి వ్యవసాయానికి కీలకంగా ఉపయోగపడటమే కాకుండా, తిరుపతి పట్టణానికి భూగర్భ జలాలను భర్తీ చేసే ప్రధాన వనరుగా నిలుస్తోందని, పట్టణంలోని దాదాపు 50% ప్రజలు ఈ నీటి వనరుపైనే, పరోక్షంగా ఆధారపడుతున్నారని ఆయన తెలిపారు. అయితే సి. మల్లవరం, పెరుమల్లపల్లి, పూడిపట్ల, చెర్లోపల్లి డంపింగ్ యార్డు, వెంకటపతి నగర్, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఎస్వీ జూ పార్క్ పరిసర అపార్ట్‌మెంట్లు వంటి పలు ప్రాంతాల నుండి శుద్ధి చేయని మురుగునీరు నేరుగా పేరూరు చెరువులోకి చేరుతుండటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటీవల నిర్మించిన వకుళమాత రోడ్డు అండర్ బ్రిడ్జి ద్వారా ఈ కలుషిత నీరు చెరువులోకి చేరుతున్నట్లు, ఈ పరిస్థితి కొనసాగితే చెరువు నీరు పూర్తిగా కలుషితమై వ్యవసాయానికి పనికిరాకపోవడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమై తిరుపతి పట్టణ ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదం ఏర్పడే అవకాశముందని చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకుని, చెరువులోకి మురుగునీటి ప్రవాహాన్ని పూర్తిగా ఆపేందుకు ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ విభాగపు సూపరింటెండింగ్ ఇంజనీర్‌లకు తక్షణ సూచనలు జారీ చేయాలని, లేకపోతే భవిష్యత్ తరాలు తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ను ఆయన కోరారు.

ఈత సరదా యువకుడు ప్రాణం తీసింది

విశాలాంధ్ర-వాకాడు: ఈత సరదా యువకుడు ప్రాణం తీసిన సంఘటన గొల్లపాలెంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గొల్లపాలెం దళితవాడకు చెందిన ఇన్నమాల ఈశ్వరయ్య(36) సోమవారం మధ్యాహ్నం గ్రామంలో ఉన్నటువంటి గుంటలో సరదాగా ఈతదేందుకు వెళ్లి మునిగిపోయి కనిపించకుండా పోవడంతో గమనించిన గ్రామస్థులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు చేపట్టిన ఫైర్ సిబ్బంది ఈశ్వరయ్య మృతి దేహాన్ని కనుగొన్నారు. ఈశ్వరయ్య మృతితో గొల్లపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెంకటగిరి: సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి స్థానిక వెంకటగిరి పట్టణంలో కార్మికుల సమావేశం నిర్వహించు కోవడం జరిగింది. డిసెంబర్ 14వ తేదీ ఆదివారం తిరుపతి గంధంనేని శివయ్య భవనంలో జిల్లా మహాసభను నిర్వహించుకోవడం జరుగుతుంది ఈ మహాసభకు జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుడు విచ్చేసి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పల్స్ పోలియోపై అవగాహన

విశాలాంధ్ర-గుడిపాల: 2025 సంవత్సరపు పల్స్ పోలియో కార్యక్రమంపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సంధ్య మాట్లాడుతూ, ఇప్పుడే పుట్టిన శిశువుల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ 21-12-2025 (ఆదివారం) రోజున రెండు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధి సోకకుండా సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలసూర్య నారాయణ, హెల్త్ సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఎల్హెచ్పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టం పై ప్రభుత్వానికి నివేదిక

విశాలాంధ్ర-చిట్టమూరు: దిత్వా తుఫాన్ ప్రభావంతో మండలంలో వరదల్లో మునిగి, పనికి రాకుండాపోయిన వారినాట్లును గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో 2800 ఎకరాల్లో వరి పైర్లు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. 80 శాతం రాయితీతో వరి విత్తనాలు పంపిణీకి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర-పుంగనూరు: ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ లబ్ధిదారులతో కలిసి బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు అయుబ్ ఖాన్ ఎస్సీ మోర్చ నాయకులు నరసింహులు సోమవారం రోజున తాసిల్దార్ రాముకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు స్థలాలు ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వాటిని దృష్టిలో పెట్టుకుని తాసిల్దార్ ఇల్లు స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుచున్నామన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల సహకారం చేయడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇల్లు స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరికి వెంటనే ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నది అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

నకిలీ విత్తనాలతో భారీ నష్టం

డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు రైతుల విన్నపం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో నకిలీ వరి విత్తనాలు విక్రయించడంతో పంటలు దెబ్బతిన్నాయని బాధపడుతున్న రైతులు సోమవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నిరసన తెలిపారు. చేతపట్టుకున్న చెదిరిన వరికంకిలతో తమ సమస్యను చూపిస్తూ, ప్రభుత్వం తక్షణమే స్పందించాలంటూ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పూజిత అగ్రో సర్వీసెస్ సెంటర్ డీలర్ ఈ ఏడాది సెప్టెంబరులో బిపిటి 2782 రకం విత్తనాలు అధిక దిగుబడి ఇస్తాయని చెప్పి అమ్మినట్లు తెలిపారు. 25 రోజుల నారుతో నాటితే మంచి పంట వస్తుందని నమ్మించి విత్తనాలు విక్రయించాడని వారు చెప్పారు. అయితే పంట పెరుగుదల పూర్తిగా దెబ్బతిని, 70, 80 రోజులకు రావాల్సిన పొట్టు, వెన్ను కేవలం 20 రోజుల్లోనే వచ్చి పంట మొత్తం పాడైపోయే స్థితికి చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై అడిగితే నంద్యాలోని అన్నపూర్ణ కంపెనీ పంపిన విత్తనాలే విక్రయించామని డీలర్ తప్పించుకుంటున్నాడని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందనీ, ప్రభుత్వం తమకు సహాయం చేసి డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. న్యాయం జరగకపోతే పోరాటానికి సిద్ధమని అన్నదాతలు హెచ్చరించారు.

ఘనంగా ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర-పాకాల: సహచర సమాంతర ఆలోచనల సామాజిక వేదిక, సత్యం చారిటబుల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ మల్లికార్జున సహకారంతో పాకాల పట్టణంలో ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు సంబంధించిన అన్ని వయసుల క్రీడాకారులు పాల్గొన్నారు. పాకాల ఉన్నత పాఠశాలలో మొత్తం ఏడు రౌండ్స్ నిర్వహించినట్టు టోర్నమెంట్ డైరెక్టర్ మారసాని విజయబాబు తెలిపారు. విజేతలందరికీ ట్రోఫీలతో పాటు మొత్తం 30 వేల రూపాయలు నగదు బహుమతులు అందించామని తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌కు చీఫ్ ఆర్బిటర్‌గా మణికంఠ కామాటం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఆర్‌బి ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, సహచర కార్యదర్శి అనీల్, కోశాధికారి మారసాని మహేష్ బాబు, మండల ప్రెసిడెంట్ జశ్వంత్, పాకాల పిఈటి టీచర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా: పెరుమాళ్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-పూతలపట్టు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఆదివారం జరిగిన పాలకమండలి ఆత్మీయ సమావేశంలో పూతలపట్టు నియోజకవర్గం నుండి పాలక మండలి సభ్యులుగా భారతీజనతాపార్టీ తరపున నియమితులైన పెరుమాళ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేను బిజెపి పార్టీ పూతలపట్టు నియోజకవర్గం నుంచి పని చేసినటువంటి సేవలను బిజెపిపార్టీ రాష్ట్ర నాయకులు మాధవన్, రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు కలికిరి మురళిమోహన్, నాసేవలను గుర్తించి నాకు కాణిపాకం పాలకమండలి సభ్యుడుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఈ అవకాశాన్ని కల్పించి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి దోహదపడతానన్నారు. నాకు కల్పించిన ఈ అవకాశాన్ని పదవిగా కాకుండా బాధ్యతగా తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఐరాల మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ నాగరాజు అధికారులకు సూచించారు. ఈరోజు ఆరు సమస్యలు వచ్చిందని వీటిని త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలం విట్టయ్యపాలెం గ్రామానికి చెందిన మునికుమారి వినోద్ దంపతులు డిసెంబర్ 03 నా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ రోజు అనగా 08 తేదీ సూళ్లూరుపేట మండల కేంద్రం భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో శ్రీ చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగ పిల్లలకు గత మూడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునికుమారి వినోద్ దంపతులు మాట్లాడుతూ సూళ్లూరుపేట మండలంలోని పిల్లలకు శ్రీ చిల్డ్రన్స్ చారిటబుల్ ఆధ్వర్యంలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం చెయ్యడం చాలా సంతోషంగా ఉందని పిల్లల అభ్యున్నతికి మరెన్నో కార్యక్రమాలు చెపాడతామన్నారు. స్కూల్ టీచర్స్ భార్గవి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నగిరి, నింద్రా, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

విశాలాంధ్ర-నగరి: నగిరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో ఓం శక్తి గుడి దగ్గర నుంచి ర్యాలీగా వచ్చి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలియపరిచి అనంతరం ఆర్డిఓ వినతిపత్రం జరిగింది. ప్రధానంగా నగిరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు వడమలపేట మండలాలను తిరుపతి జిల్లాలో నగిరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. కానీ నగిరి నింద్ర విజయపురాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా అన్ని విధాలుగా విద్యా వైద్య ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా ఈ మూడు మండలాలను తిరుపతిలో జిల్లాలో కలపాలని ప్రకటించారు ప్రకటించినరకు మూడు మండలాల్లో తిరుపతి జిల్లాలో కలపాలని ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమంలో కోదండయ్య బాబు నిజాం వేలన్ గోపి రవి రాజవేలు రఫీ మస్తాన్ కుమారస్వామి నాగూర్ రాజేంద్ర భూపతి గోపాల్ రాజేష్ అల్లాబక్షి వీరితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టిఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా సోమచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పలమనేరు పట్టణానికి చెందిన ఎన్.సోమచంద్రారెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే అనేక విభాగాలకు అనేక హోదాలలో నియమించిన పార్టీ తాజాగా ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులుగా సోమచంద్రారెడ్డిని, పలమనేరు నియోజకవర్గం ఉపాధ్యాయ విభాగం అధ్యక్షులుగా బి.గోవిందరెడ్డిని, ఉద్యోగ, పెన్షనర్ ల విభాగం అధ్యక్షులుగా కె.నాగభూషణం లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఈ పదవులలో నియమించిన రాష్ట్ర పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, పలమనేరు ఇంచార్జ్ వెంకటేగౌడలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించండి: సిఐ సురేష్ కుమార్

విశాలాంధ్ర-చంద్రగిరి: ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని చంద్రగిరి సిఐ సురేష్ కుమార్ తెలిపారు. వాహన చోదకులూ తస్మాత్ జాగ్రత్తగా మెలగాలని మైనర్లకు వాహనాలిస్తే వాహన యజమా నులపై మరియు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు చంద్రగిరి మండలంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వాటి నివారణ నిమిత్తం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వాటి అమలులో భాగంగా చంద్రగిరి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాల కట్టడిలో భాగంగా మండలంలో ఒక నెల రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ మేరకు చంద్రగిరి బస్టాండ్ కూడలిలో వాహన చోదకులుకు అనేక సూచనలు ఇచ్చారు. వాహనచోదకులు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలను వివరిస్తూ హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి అనేక కారణాలు గుర్తించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు నెల రోజుల పాటు వాహనాలను తనిఖీ (స్పెషల్ డ్రైవ్) చేయనున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు సోమవారం హుండీ లెక్కింపు 65 రోజులు గాను, 78,79,574, లక్షల నగదు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏకాంబరం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఆలయ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదలియార్ కార్పొరేషన్ సభ్యునికి సన్మానం

విశాలాంధ్ర-పాకాల: రాష్ట్ర మొదలియార్ సంక్షేమం, అభివృద్ధి సభ్యులు పాకాల పట్టణానికి చెందిన శరవణన్ కు పాకాల టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. సోమవారం విజయవాడ పట్టణము నందు గల బీసీ భవన్లో మొదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులుగా ప్రమాణం చేసిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు కాలప్ప మోహన్ షాజహాన్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

వరల్డ్ రికార్డుకు అడుగులు: అంధ బాలుడి సాహసం

విశాలాంధ్ర-బంగారుపాళ్యం: పూతల పట్టుకు చెందిన 11 ఏళ్ల అంధ బాలుడు హర్షవర్ధన్ వరల్డ్ బుక్ రికార్డు కోసం సోమవారం 200 కిలోమీటర్ల 'బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్ స్కేటింగ్' మారథాన్‌కు శ్రీకారం చుట్టాడు. రికార్డు యత్నం వివరాలు ప్రారంభం: సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని నంగలి టోల్‌గేట్ వద్ద స్కేటింగ్ ప్రారంభించాడు. చేరుకున్న ప్రాంతం: ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని బంగారుపాళ్యం మండలం చేరుకున్నాడు. ప్రోత్సాహం: ఈ రికార్డు యత్నం శాప్ (చైర్మన్ అనిమిని రవి నాయుడు ప్రత్యేక ప్రోత్సాహంతో జరుగుతోంది. పర్యవేక్షణ: బాలుడు రాష్ట్ర సరిహద్దు దాటే వరకు బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పర్యవేక్షించారు. రికార్డు సంస్థలు: ప్రపంచ రికార్డు నమోదు కోసం వజ్ర వరల్డ్ బుక్, వండర్ బుక్, జీనియస్ బుక్ ప్రతినిధులు ఈ యత్నాన్ని పర్యవేక్షిస్తు న్నారు. చూపు లేకపోయినా, ఈ సాహసోపేతమైన రోడ్ స్కేటింగ్ మారథాన్‌లో హర్షవర్ధన్ దూసుకుపోవడం ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

చేతివృత్తులే ఆర్థిక భరోసా

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో తుమ్మలగుంట క్లస్టర్ జనార్ధన్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు ఉచిత టైలరింగ్ శిక్షణను రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తుల్లో శిక్షణ తీసుకుని కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంలా ఉండాలని తెలిపారు. చేతివృత్తులు నేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలను పొంది తద్వారా చిన్న చిన్న యూనిట్లు స్థాపించే స్థాయి లో ఉండాలని తెలిపారు. ముడి సరుకులు పంపిణీ చేశారు. సిబ్బంది నాగేశ్వరరావు, మునిరాజా, నీలమ్మ, 50 మంది మహిళలు పాల్గొన్నారు.

గూడూరును జిల్లా చేయండి లేదా నెల్లూరులో కలపండి



విశాలాంధ్ర-చిట్టమూరు: గూడూరును జిల్లా చేయండి లేదా నెల్లూరులో కలపాలని చిట్టమూరు మండలం బీజేపీ నాయకులు తుమ్మగుంట భాస్కర్ సోమవారం మండల తాసిల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలకు నెల్లూరు జిల్లాతో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని. గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ బీజేపీ సీనియర్ నాయకులు నాగరాజా, రమణయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశంలో ఎమ్మెల్యే డా. విజయశ్రీ

విశాలాంధ్ర-తడ: రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. సోమవారం సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసీ పరిధిలోని పులివెంద్రలోని కార్యాలయంలో నిర్వహించిన ఏఎంసి కమిటీ తొలి సమావేశంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పాల్గొని రైతులకు అండగా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర, మార్కెట్ అభివృద్ధి చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ పని ముట్లు తగ్గి రైతుకు ఆర్థికంగా లాభం కలిగిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద ఒక్కో రైతుకు రెండు విడతల్లో మొత్తం 14 వేలు ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకాల సహాయం రైతులకు సకాలంలో అందిందా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు 'రైతన్న కోసం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించామని తెలిపారు. సబ్సిడీ ద్వారా రైతులకు డ్రోన్లు అందించి ఆధునిక వ్యవసాయానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నదని పేర్కొన్నారు. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం ప్రాంతాల్లో ఏఎంసీ వ్యవసాయ కమిటీ ద్వారా రైతులకు మరింత ఉపయోగపడేలా పటిష్టంగా అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. దొరవారిసత్రం మండలం, యెకోలు గ్రామం పరిధిలో కొత్త ఏఎంసీ యార్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆమె సందర్భంగా తెలిపారు. ఏఎంసీ యార్డులో అంతర్గత రోడ్లు సరిగా లేని కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని తప్పకుండా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మన ప్రాంతంలో వరిపంట సాగు అధికంగా ఉన్నందున, వరి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని మార్కెట్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. వ్యవసాయ భూముల కు మట్టి పరీక్షలు ద్వారా రైతులు సరైన పంటలు సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారని, రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఎరువు కొరత (యూరియా సమస్య) లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ మాట్లాడుతూ రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడమే తన మొదటి కర్తవ్యం మరియు ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్య ఇస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణం లో మొక్కలను నాటారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి బొమ్మన పలని, పూడి సెల్వం, బొమ్మన ఏకాంబరం మరియు కమిటీ సభ్యులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల హక్కుల పోరాట కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-వెంకటగిరి: వీధి వ్యాపారుల హక్కులు మరియు రక్షణ చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతలు, నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం. జనార్ధన్, సిహెచ్ శివకుమార్ తెలియజేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు పోలేరమ్మ ఆర్చ్ సర్కిల్ నందు వీధి వ్యాపారుల అవగాహన సదస్సు కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.జనార్ధన్ , సిహెచ్ శివకుమార్పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది వీధి విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్లపై ప్రధాన కూడళ్లలో ప్రజలకు రోజువారి సమాజానికి అవసరమైనవి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారని, వీరందరి హక్కులు రక్షణ మరియు వీధి వ్యాపారుల చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతల నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డిసెంబర్ 15వ తేదీన సోమవారం ఉ 10.00 గంటలకు, తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవన్ నందు నిర్వహించబడుతుందని ఈ అవగాహన సదస్సులో వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో వున్న వీధి వ్యాపారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని వారి హక్కులు అదేవిధంగా వారి బాధ్యతలు తెలుసుకోవాలని వీధి వ్యాపారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు నరసింహులు ప్రధాన కార్యదర్శి మునీంద్రా, చెంచు కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి రూరల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు ఇల్లు స్థలాలు చూపించాలని సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వేదాంతపురం పంచాయితీ రాందాస్ కాలనీ ఇళ్ల లేని నిరుపేదలతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విశ్వనాధ్ మాట్లాడుతూ తిరుపతి రూరల్ ప్రాంతంలో గత ప్రభుత్వం 14 వేలకు పైగా ఇంటి పట్టాలు మంజూరు చేశారని కొంతమందికి మాత్రమే ఇళ్ల స్థలాలు చూపించి సిందేపల్లి ప్రాంతంలో 9 వేల పట్టాల మంజూరు చేసి ఇళ్ల స్థలాలు మాత్రం చూపించడం లేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన అనుమతి లేని లేఅవుట్లను వెంటనే రద్దుచేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణ ప్రాంత వాసులకి రెండు సెంట్లు, రూరల్ ప్రాంతం వారికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం కొరకు ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు, తిరపతి అర్బన్, రూరల్ ప్రాంతంలో మాత్రం గత ప్రభుత్వం గానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గానీ ఒక ఇల్లు కూడా నిర్మాణం చేసి పేదలకు ఇవ్వలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు కే.పద్మనాభరెడ్డి, వేదాంతపురం శాఖా కార్యదర్శి రామమూర్తి, విజయ, రాజమ్మ రమ్య, మన్నెమ్మ, శకుంతలమ్మ , ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

వర్షాలతో నిమ్మలో బోర్డో మిక్సర్ వాడాలి

విశాలాంధ్ర-దక్కిలి: ప్రస్తుతం విస్తృతంగా వర్షాలు కురిసి ఆగిపోయాయి దింతో రైతులు వెంటనే బోరో మిక్సర్ ని వాడాలని ఉద్యాన శాఖ అధికారి ఆనంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షాలు ఆగిపోయాయి రైతులు నిమ్మ తోటల్లో బోర్డో మిక్సర్ ని తయారు చేసుకొని చెట్టు అంత తడిచేలాగా స్ప్రే చేయాలని తెలిపారు. ఇక నిమ్మ చెట్టుకు వచ్చే శిలీంద్ర తెగుళ్లు అన్ని తగ్గుతాయన్నారు.

ఎలా నివాసం చేయాలి

విశాలాంధ్ర-దక్కిలి: మండలంలోని చెన్నసముద్రం గ్రామ ఎస్సీ కాలనీ ఇళ్ల లో శేఖర్ నాయుడు వ్యవసాయ పొలం నీళ్లలోకి వదలడంతో ఎలా ఇక్కడ నివాసం చేయాలని సిపిఐ నాయకులు చిన్నం పెంచిలయ్య, నియోజకవర్గ ఇంచార్జి ప్రెసిడెంట్ బాలకృష్ణయ్యలు పేర్కొన్నారు. సోమవారం మండలం లోని చెన్నసముద్రం దళిత వాడ పరిస్థితి స్వయంగా చూశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ఇళ్లలో నివాసం చేయాలంటే దుర్గం దమైన వాసన అంటు వ్యాధులతో అలమటిస్తున్నామని తెలిపారు. శేఖర్ నాయుడు 4.10 ఎకరాలు కాగ వ్యవసాయ పొలం ఉంది. అయితే 3 ఎకరాలు ఆక్రమణ చేశారని తెలిపారు. అతను పొలంకు సంబందించిన వృధా నీటినీ ఎస్సీ కాలనీ లోకి వదిలి నడిచే దారిని బురద మయం చేసి పేదవారిని ఎస్సీలను లేకుండా చేయాలని చుస్తున్నారని తెలిపారు. ఇటీవలన వక అమాయకుడు భూమి అక్రమంగా స్వాధీన పరుచుకొని వ్యవసాయ ము చేస్తుంటే అది ఏంది అని అడిగి నందున భూమికి సంబంధించిన మహిళాలు అని చూడకుండా బురద లో పడేసి భయంకరంగా కొట్టిన ఘనుడు ఇతని పై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు కోవడం జరిగిందన్నారు. ఇతని ఆగడాలు అదుపు చేయాలని తహసీల్దార్, పోలీసులకు చేయడం జరిగింద న్నారు. రూరల్ మండల కార్యదర్శి ఎస్ వి. నరసింహులు ఉన్నారు.

మెరుగైన బోధనే టీచ్ టూల్ లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్పీ బీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజుల టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి అంబటి బాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోర్సు డైరెక్టర్ బాలయ్య మాట్లాడుతూ... ఈ టీచ్ టూల్ శిక్షణ ద్వారా విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులు, పిల్లల్లో స ృజనాత్మకత పెంపు లాంటి అంశాలు ఎంతో ఉపయోగకరమని, శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధ్యాయులు పాఠశాలల్లో విధిగా టీచ్ టూల్ అబ్జర్వేషన్ చేయాలని ఈ రెండు రోజుల శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని బోధనను మెరుగుపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, గోపి రిసోర్స్ పర్సన్లు సూపర్ పవన్, సురేష్ బాబు, శ్వేతకుమారి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



విశాలాంధ్ర-కార్వేటినగరం: డి.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 15 మంది రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఎం.పీ.డీ.ఓ చంద్రమౌళి కోరారు. పాఠశాల హెచ్.ఎం నాదముని రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులనుదేశించి ప్రసంగించారు. ఒకే పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం అభినందనీయమని సంచాలకులు కిషోర్ కుమార్ హెచ్.ఎంలను అభినందించారు. ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, కళై వాణి, బొజ్జా రాము, సుమతి, రవి, రాములు, రంజిత్ కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్యారాణి పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇలియాజ్

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి గా మండల కేంద్రంలోని ధన్నూపురం ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు షేక్ ఇలియాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రం చిత్తూరు లో జరిగిన ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశం లో జరిగిన ఎన్నికల్లో జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. మండలం నుండి జిల్లా శాఖకు ప్రాతినిధ్యం వహించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేసే అవకాశం కల్పించి నందుకు ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఇదే కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లుగా జి. జయప్ప, తారకనాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తో పాటు జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులుగా ఏ. ఎన్. సుబ్రహ్మణ్యం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నుకోబడిన వారికి మండల ఎస్టీయూ శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఆర్చరీలో సిల్వర్ మెడల్ సాధించిన లయోలా కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణానికి చెందిన వెంకట లోకేష్ సబ్ జూనియర్ జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్లో సిల్వర్ మెడల్ సాధించాడు ఈ సందర్భంగా లయోలా కాలేజీ కరస్పాండెంట్ పంట శ్రీనివాసులు రెడ్డి లోకేషన్ సన్మానించి అభినందనలు తెలిపారు.గూడూరు పట్టణానికి చెందిన వెంకట లోకేష్ లయోలా కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు నవంబర్ 22వ తేదీ నుండి 30వ తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్ లో జరిగిన సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించాడు కళాశాల కరస్పాండెంట్ పంట శ్రీనివాసులు రెడ్డి వెంకట లోకేష్ ను కోచ్ శివశంకర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ లోకేష్ విద్యతోపాటు ఆర్చరీ క్రీడలో రాణించడం అభినందనీయమని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు . ఈ కార్యక్రమంలో రాజా నారాయణ, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు .

రీ ఓపెన్‌కి తావు లేకుండా అర్జీలు పరిష్కరించాలి

పౌరులకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో , రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు,తహసిల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలు లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజు వారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఆరు నెలలు వరకు 68,998 వినతలు స్వీకరించడం జరిగిందని వాటిలో 58,594 వినతలు పరిష్కరించడం జరిగిందని మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులకు వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వినతలు అందజేశారని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన వినితులను ఫ్రీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి అధనపు నిధులు కేటాయించండి

➡ తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

➡ ఆరణియార్ పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన తుడా చైర్మన్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పిచ్చాటూరు : అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకుందని, అయితే గతంలో కేటా యిం చిన నిధులు చాలడం లేదని, అధనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్‌తో కలిసి పిచ్చాటూరు అరణియార్ పర్యాటక అభివృద్ధికి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఇరిగేషన్ ఈఈను పర్యాటక అభివృద్ధి పనులకు తుడా సంస్థ గతంలో రూ.2.0 కోట్లు మంజూరు చేసిందని, ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరుకు ందన్నారు. అయితే జీఎస్టీ పెరుగుదల, రేట్లు పెరుగు దల కారణంగా గతంలో కేటా యించిన నిధులు చాలడం లేదని, అధనంగా రూ.60 లక్షలు నిధులు కేటాయించి పనులు పూర్తికి సహకరించాలని ఆయన తుడా చైర్మన్ ను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ఈ ప్రాజెక్టు పూర్వ వైభవాన్ని వివరించి, అదనపునిధులు కేటాయించి ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు. తూడ చైర్మన్ దివా కర్ రెడ్డి మాట్లాడుతూ సత్తివేడు నియోజక వర్గానికి ఆరు నియర్ ప్రాజెక్టు ఒక గొప్ప వరమని ఈ ప్రాజెక్టులో తుడా కార్యాల యము భాగస్వామ్య లైట్ హౌస్, బోటింగ్ మొదలగు అభివృద్ధి పనులకు కాను ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి తుది దశకు చేరుకున్నదని మిగిలిన పనులు పూర్తి చేయు టకు కావలసిన నిధిని ఇరిగేషన్ అధికారులు ప్రణాళిక తయారుచేసి పంపించిన ఎడల మూడు నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు విహార యాత్రలకు అందజేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాజీ మార్కె టింగ్ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి కోరిక మేరకు పిచ్చా టూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి డ్రైనేజీ నిర్మించుటకు నిధులు కూడా తూ డ కార్యాలయం అధికారులతో మాట్లాడి వెంటనే సిఫార్సు చేసి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రస్తుతం పరిశీలించిన పనుల తో పాటు తమిళనాడు సరిహద్దులో ఉన్న ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గమైన సత్యవేదును తుడా సంస్థ దత్తత తీసుకొని సమగ్ర అభివృద్ధి చేపట్టాలని తుడా చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర ్మంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బిజెపి లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు ట్రాఫిక్ మళ్లింపు

- వాహన చోదకులు సహకరించాలి

- డీయస్పీ నరసింహమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఏడుగంగల జాతర నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని... వాహన చోదకులు ఇందుకు సహకరించాలని డీయస్పీ కె.నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒకటవ పట్టణ పోలీసు స్టేషనులో మీడియాతో మాట్లాడారు. ఏడుగంగల జాతర సందర్భంగా ప్రతియేటా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని... ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా...ఏపీసీడ్స్ కూడలి నుంచి పట్టణంలోనికి ప్రవేశించే వాహనాలను మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి గురువారం ఉదయం 7గంటల వరకు పట్టణంలోనికి అనుమతించమన్నారు. ఈ వాహనాలను రెండవ పట్టణ పోలీసు స్టేషనులో సమీపంలో గల నంది కూడలి నుంచి ఎంజీఎం ఆస్పత్రి మీదుగా ఆర్టీసీ బస్టాండు వైపు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇక నాయుడుపేట వైపు నుంచి శ్రీకాళహస్తిలోకి ప్రవేశించే వాహనాలు సైతం ఎంజీఎం ఆస్పత్రి మార్గంలో ఆర్టీసీ బస్టాండు, పిచ్చాటూరు రోడ్డు వైపు రావాల్సి ఉంటుందన్నారు. ఇక శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు నుంచి వెళ్లే వాహనాలు ఎంజీఎం ఆస్పత్రి మార్గంలో అనుమతిస్తామన్నారు. ఈ వాహనాలు నంది కూడలి నుంచి ఏపీసీడ్స్ కూడలి, బైపాస్ రోడ్డుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు మాత్రం ఏపీసీడ్స్ కూడలి, పొన్నాలమ్మగుడి మీదుగా అనుమతిస్తామన్నారు. వాహన చోదకులు ఈ మార్పులు గమనించి పోలీసులకు సహకరించాలని డీయస్పీ నరసింహమూర్తి కోరారు.

శ్రీసిటీలో సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీపై సదస్సు

విశాలాంధ్ర - సత్యవేదు: ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025 - 2030 పై ఉన్నతస్థాయి సమావేశం సోమవారం శ్రీసిటీలో నిర్వహించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా. పి.కృష్ణయ్య (మాజీ ఐఏఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆ శాఖ అధికారులు,పరిశ్రమల ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు.కాలుష్య నియంత్రణతో పాటు చెత్త నుండి సంపద సృష్టించాలన్న రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలపైఇందులో విపులంగా చర్చించారు.డా. పి.కృష్ణయ్య మరియు ఇతర ప్రతినిధులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్, శ్రీసిటీ అమలు చేస్తున్న 3ఆర్ (రెడ్యూస్,రీయూస్,రీ సైకిల్) విధానాల ప్రాధాన్యతను,నిబద్ధతను వివరించారు. ప్రత్యేకించి శ్రీసిటీ జీరో వ్యర్థ లక్ష్యాలను ప్రస్తావిస్తూ, స్కోర్ పోర్టల్ ను వినియోగించుకుని శ్రీసిటీ ప్రాంతంలో 3ఆర్ పద్ధతులను మరింత బలోపేతం చేయాలంటూపరిశ్రమ ప్రతినిధులకు పిలుపునిచ్చారు.శ్రీసిటీ సుస్థిర పర్యావరణ హిత కార్యక్రమాలను ప్రశంసించిన డా.కృష్ణయ్య,ఈ తరహా ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడంలో ఇతర పారిశ్రామిక కేంద్రాలకుశ్రీసిటీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, పారిశ్రామిక ఉప ఉత్పత్తులను రీసైకిల్ చేయడం,పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం అత్యుత్తమ పద్ధతులుగా పేర్కొన్న ఆయన,వ్యర్థ నిర్వహణ ఏజెన్సీలు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. జీవ వైవిధ్య పరిరక్షణ,పచ్చదనం పెంపును శ్రీసిటీ పరిశ్రమలు భాద్యతగా స్వీకరించడం సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీసిటీ సుస్థిరత ప్రణాళికను ప్రస్తావిస్తూ, భవిష్యత్తుకు 3ఆర్ పద్ధతులు అనివార్యమని ఉదాటించారు. ఉపాధి సృష్టి మరియు కాలుష్య నియంత్రణ మధ్య సమతుల్యతను పరిశ్రమలు పాటించాలని, ఇందుకోసం రెగ్యులర్ ఆడిట్లు,పర్యవేక్షణ అవసరమని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సర్క్యులర్ ఎకానమీ విధానాన్ని వివరిస్తూ, సర్క్యులర్ పార్కులు,3ఆర్ సెంటర్లు,ప్లాస్టిక్ నిషేధం,చెత్త నిర్మూలన,ఎంఎస్ఎంఈ లకు అవకాశాలు వంటి పలు కార్యక్రమాలు ఇందులో భాగంగా పేర్కొన్నారు.ఈ విధానం 2025 ఆగస్టులో రాష్ట్ర కేబినెట్ ఆమోదం పొందిందన్నారు.అన్ని రంగాలలో త్రీఆర్ సూత్రాల ప్రాతిపదికగా వ్యర్థాలను వనరులుగా మార్చి అమలు చేయడం ఈ విధానం లక్ష్యంగా వివరించారు. తన సందేశంలో ఏపిపిసిబి చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి , సర్క్యులర్ ఎకానమీ మరియు వ్యర్థాల పునర్వినియోగంపై సమగ్ర విధానాన్ని రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టిని, నాయకత్వాన్ని కొనియాడారు. సర్క్యులర్ ఎకానమీ సూత్రాల ఆచరణ, సుస్థిర పారిశ్రామిక ప్రగతి అంశాలలో శ్రీసిటీ కీలకపాత్ర పోషిస్తోందని ఆయన పునరుదాటించారు.